## తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత

ఖైరతాబాద్, ఏప్రిల్ 27 : తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగు భాష పరిరక్షణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం ప్రొఫెసర్ కశీం అధ్యక్షతన జరిగింది. ఆచార్య ఉమామహేశ్వర్ రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో ప్రభుత్వ జీవోలు తెలుగులోనే వచ్చేవన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 90 శాతం తెలుగు మాట్లాడే వారే ఉన్నారని, కాని తెలుగుకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. ఆచార్య సుభాష్ మాట్లాడుతూ సచివాలయంలో ఇప్పటి వరకు మూడు శాతం కూడా తెలుగును వాడడం లేదని, కొందరు ఐఏఎస్ అధికారులే తెలుగుకు సరైన ప్రాధాన్యతనివ్వడం లేదన్నారు. కవి రచయిత నందిని సిధారెడ్డి, కవి రచయిత పసునూరి రవీందర్‌లు మాట్లాడుతూ తెలుగును ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు ప్రథమ భాషగా బోధించాలన్నారు. ఈ సమావేశంలో మాతృభాష సంరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ మావిశ్రీ మాణిక్యం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి. గిరీశం, ప్రొఫెసర్ సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సిల్మా నాయక్, డాక్టర్ నర్సింహులు, డాక్టర్ మాలతి, డాక్టర్ బన్న ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ రోడ్లపై పార్కింగులొద్దు

మణికొండ, ఏప్రిల్ 27 : జనవాసాలు తిరిగే ప్రాంతాల రహదారులపై రాంగ్‌రూట్‌లో పార్కింగులు పెట్టి ప్రమాదాలకు కారకులు కావద్దంటూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని కేపీఆర్ కాలనీ వాసులతో కలిసి నాయకులు అవగాహన కార్యక్రమాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. కొన్ని రోజులుగా కాలనీ అంతర్గత రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, ఫలితంగా అత్యవసరంగా బయటకు వెళ్లేవారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కాలనీ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కేపీఆర్ కాలనీ వాసులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, సింహరాజరెడ్డి, గణేష్‌రెడ్డి, సురేష్, శ్రీధర్, హరిష్, మురళి, శంకర్ ప్రసాద్, దినేష్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యపర్చడంలో కవులు,కళాకారుల పాత్ర కీలకం

హిమాయత్ నగర్,ఏప్రిల్ 27: ప్రజలను చైతన్యపర్చడంలో కవులు, కళాకారుల పాత్ర కీలకమని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ ఎన్ రెడ్డి భవన్ లో కవుల, కళాకారుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేవీఎల్, నగర అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్, కళాకారులు మోహన్ రావు,రామకృష్ణ,రాము మాట్లాడారు.

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

హిమాయత్ నగర్ ,ఏప్రిల్ 27: దేశంలోని యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు మే 15 నుంచి ఏపీలోని తిరుపతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్య నిర్వ హక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, నగర అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ ఆదివారం నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు.

## ఫంక్షన్‌కు వెళ్లొచ్చేసరికి చోరీ

బంజారాహిల్స్.ఏప్రిల్ 27: ఫంక్షన్‌కు వెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడి ఆభరణాలు చోరీ అయిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఫస్ట్ లాన్సర్‌లో నివాసం ఉంటున్న బషీర్‌బిన్ బిలాల్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. శనివారం ఆరాంఘర్‌లో ఫంక్షన్ కోసం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి వెళ్లి తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో తిరిగొచ్చారు. ఇంటి తాళాలు పగులగొట్టబడి కనిపించింది.లోనికి వెళ్లి చూడగా అల్మారాలో ఉండాల్సిన 7గ్రాముల బంగారు ఆభరణాలు, 50తులాల వెండి ఆభరణాలు చోరీ అయినట్లు గుర్తించారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

వెంగళరావునగర్, ఏప్రిల్ 27 : ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురైన ఓ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మధురానగర్‌లో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం ఖమ్మం జిల్లా మాధారమ్ గ్రామానికి చెందిన ఇసాంపల్లి పుల్లయ్య తన భార్య మాణిక్యమ్మతో కలిసి 24 ఏండ్ల క్రితం నగరానికి వచ్చారు. మధురానగర్‌లోని డీ బ్లాక్ పార్కులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. వీరి రెండో కుమార్తె వెన్నెల (18) స్థానికంగా ఉండే ఎన్.ఆర్.ఐ కళాశాల్లో ఇంటర్ చదువుతుంది. మొదటి సంవత్సరంలో రెండు సబ్జెక్టులు ..ఇటీవల వచ్చిన ఇంటర్ రెండో సంవత్సర పరీక్ష ఫలితాల్లో కూడా 3 సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపం చెందింది. ఈ నెల 22న సాయంత్రం పుల్లయ్య పార్క్ గేట్లు మూసివేసి తమ గదికి వెళ్తుండగా కుమార్తె వెన్నెల గది వాకిలి వద్ద అపస్మారక స్థితిలో పడి ఉంది. పురుగుల మందు వాసన వస్తుండంతో వెంటనే ఆమెను నిమ్స్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి స్వాధీనం

బంజారాహిల్స్: అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని ఉదయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న బి.రఘు(25) సమీపంలోని స్టార్ ఆస్పత్రిలో కార్డియాలజీ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. ఇటీవల రఘుకు మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన షేక్ అమ్జద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి గంజాయి విక్రయిస్తున్నాడు. దానిలో భాగంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 13లోని శ్మశానవాటిక అంబేద్కర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న హెచ్ న్యూ విభాగం సిబ్బంది, బంజారాహిల్స్ పోలీసులు నిఘా పెట్టారు. నిందితుడు శ్మశాన వాటికలోకి రాగానే అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ నిర్వహించగా బ్యాగులో 1.5కేజీల గంజాయి లభ్యమైంది. అదుపులోకి తీసుకుని విచారించగా తాను అమ్జద్ వద్దనుంచి కొనుగోలు చేసి రూ.250 నుంచి రూ. 300 చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఈ మేరకు పోలీసులు రఘుతో పాటు షేక్ అమ్జద్ మీద ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడు రఘును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# గులాబీ జెండాతోనే.. తెలంగాణకు రక్షణ

- అభివృద్ధి , సంక్షేమంలో కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం
- బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్
- వరంగల్ సభకు భారీగా తరలిన శ్రేణులు
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా వాడవాడలా గులాబీ జెండాఎగురవేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు



యూసుఫ్‌గూడ డివిజన్ నుంచి ఛలో వరంగల్ సభకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



పీరం చెరువు గ్రామంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు , పాల్గొన్న పార్టీ నేతలు



జూబ్లీహిల్స్ డివిజన్ నుంచి వరంగల్ సభకు బయలుదేరుతున్న కార్యకర్తలతో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

జూబ్లీహిల్స్ జోన్ బృందం,ఏప్రిల్ 27: తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండాతోనే రక్షణ అని, అభివృద్ధిలో అయినా సంక్షేమంలో అయినా కేసీఆర్ పాలన దేశానికే మార్గాన్ని నిర్దేశించిందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పర్యటించి పార్టీ జెండాలు ఆవిష్కరించారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన బీఆర్ఎస్ పార్టీ పేదలకు సంక్షేమ పథకాలు అందించి గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ఎన్నిపార్టీలు వచ్చినా బీఆర్ఎస్ అంటే తమ ఇంటిపార్టీ అనే భావన అందరిలో నెలకొందంటే కారణంగా పదేళ్ల బీఆర్ఎస్ పాలనే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్యరావుతో పాటు అన్ని డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు,సీనియర్ నేతలు పాల్గొన్నారు.

### ఖైరతాబాద్ నియోజకవర్గంలో..

బంజారాహిల్స్: బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఘనంగా నిర్వహించారు.

- వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి పలు బస్తీల్లో పర్యటించి జెండాలు ఎగురవేశారు.
- జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఫిలింనగర్‌లో జెండా ఎగురవేసి వరంగల్ సభకు కార్యకర్తలతో కలిసి బయలుదేరారు. బంజారాహిల్స్ డివిజన్ బీఆర్ఎస్ నేత రాజు జేజోల నాయకత్వంలో జెండా ఎగురవేసి రజతోత్సవ సభకు బయలుదేరారు.

### హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో..

హిమాయత్ నగర్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో మాజీ కార్పొరేటర్ జె.హేమంతయాదవ్ కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు జె.బాబుయాదవ్, కృష్ణయాదవ్, కొల్కుల శ్రీకాంత్, రఘు, బాబు, సత్యనారాయణ, రామకృష్ణ, సయ్యద్ పాల్గొన్నారు.

### అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్

మైలార్‌దేవ్‌పల్లి: తెలంగాణ రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించగలిగే నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడే అన్న విషయం ప్రజలకు అర్థమైందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కొలన్ సుభాష్‌రెడ్డి, చిట్టిగారి నరేందర్‌రావు, జాలిగం చిత్తారి, అప్పారెడ్డి ముఖేష్, పుప్పాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ మున్సిపాలిటీలో..

శంషాబాద్ రూరల్: బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఆదివారం శంషాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లా కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు అక్కడి నుంచి బస్‌స్టాండ్ వద్ద జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మోహన్‌రావు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్, మంచర్ల శ్రీనివాస్, రాజేందర్, కొన్నమొల్ల శ్రీనివాస్, సయ్యద్‌గౌస్‌పాషా, సత్యనారాయణగౌడ్,గూడెపు అశోక్,లక్ష్మణ్‌నాయక్, రాజునాయక్‌లతో పాటు పలువురు వేడుకలు నిర్వహించారు.

### బోరబండ నుంచి..

ఎర్రగడ్డ : బీఆర్ఎస్ రాజతోత్సవ సభకు బోరబండ నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే విష్ణు స్థానిక బస్ టెర్మినల్ చౌరస్తాలో గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారంతా వివిధ వాహనాల్లో బయల్దేరారు. విష్ణు తో పాటు డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, ఖదీర్, రమేష్ యాదవ్, లడ్డు, సూర్యకళ, బాబా నాయక్ తదితరులు సభకు వెళ్లిన వాళ్లలో ఉన్నారు.

### బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

బండ్లగూడ: వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ బండ్లగూడ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. రాజేంద్రనగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, బుద్వేల్, శివరాంపల్లి, ఆరాంఘర్, డైరీ ఫార్మ్, ఉప్పరపల్లి, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల నుంచి బిఆర్ఎస్ సభకు తరలి వెళ్లారు.

- బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోల్ల నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బహిరంగ సభకు బయలుదేరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు



వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి



హిమాయత్ నగర్ లో జెండా ఊపుతున్న హేమలత యాదవ్

### సోమాజిగూడ డివిజన్ లో..

ఖైరతాబాద్: పోరాటాల పురిటిగడ్డ వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఖైరతాబాద్ బడా గణేశ్ వద్ద టీయుఎఫ్ఐడీసీ మాజీ చైర్మన్ విప్లవ్ కుమార్ కె. విప్లవ్ కుమార్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గజ్జెల ఆనంద్ కలిసి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.

- సోమాజిగూడ డివిజన్ లో బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేటర్ ఎ. మహేశ్ యాదవ్, హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ కె. ప్రసన్నరామ్మూర్తి గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీఎస్ మక్తా, ఎంఎస్ మక్తా, జాఫర్అలీ బాగ్, సోమాజిగూడ, కుందన్ బాగ్, పోచమ్మబస్తీల నుంచి పది బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ, బీఆర్ఎస్ నాయకులు ఎస్ కే అహ్మద్, మధుకర్ యాదవ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు రావుల విజయ్ కుమార్ ప్రేమ్ నగర్ బస్తీలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి చలో వరంగల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు పది బస్సుల్లో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. .

### గులాబీ జెండా అన్నివర్గాల అండ

మణికొండ : నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల శ్వాసగా తన ప్రాణాలను లెక్క చేయకుండా అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన మహా యోధుడు కేసీఆర్ అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పలుచోట్ల పార్టీ జెండావిష్కరణ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ బహిరంగసభకు వేలాదిమంది గులాబీశ్రేణులతో కలిసి బయలుదేరారు.

- పార్టీ అధ్యక్షుడు డి.సీతారాం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నుంచి ఐదు బస్సులు, 20 కార్లల్లో జై తెలంగాణ నినాదాలతో బయలుదేరి వెళ్లారు.
- నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, మంచిరేవుల, నార్సింగి, గండిపేట, కోకాపేట గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాలను చేపట్టి అనంతరం వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు బండ్లగూడలోని ఆరెమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అక్కడ నుంచి వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఆరీఫ్, లక్ష్మణ్‌రావు, నరేందర్, శ్రీకాంత్, నార్సింగి మున్సిపాలిటీకి చెందిన విష్ణువర్ధన్,ధార మహేందర్, పర్వేద రాజు, ప్రవీణ్‌కుమార్, రజక్, మహమూద్, తదితర నేతల ఆధ్వర్యంలో ఎల్కతుర్తి సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.



### రూపారెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలిన మహిళామణులు

గోసపడుతున్న తెలంగాణకు ఉద్యమంగా ఊపిరిపోసి..ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్రాన్ని సాధించి అన్నివర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన మహనీయుడు కేసీఆర్ అడుగుజాడల్లో నడిస్తేనే తెలంగాణకు అభివృద్ధి సాధ్యమంటూ యావత్తు రాష్ట్రం ఎదురుచూస్తోందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మహిళావిభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి అన్నారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బహిరంగ సభకు ఆమె వందలాది మంది మహిళా నాయకులతో కలిసి వరంగల్ సభకు బయలుదేరారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ నినాదాలతో ముందుకుసాగారు.



పుప్పాలగూడలో పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు ఆరీఫ్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు తరలివెళ్తున్న నాయకులు



మణికొండ మున్సిపాలిటీలో పార్టీ జెండావిష్కరిస్తున్న అధ్యక్షుడు సీతారాం దూళిపాళ పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న



గంధంగూడలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు




హిమాయత్ నగర్ వై జంక్షన్‌లో గులాబీ జెండా ఎగురవేసిన జె. హేమలత, బాబుయాదవ్,పాల్గొన్న పార్టీ నాయకులు



బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రాజేంద్రనగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్తున్న పార్టీ నాయకులు



శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మోహన్‌రావు ఆధ్వర్యంలో వరంగల్ సభకు వెళ్తున్న నాయకులు



శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్, తదితరులు



ఆరె మైసమ్మ దేవాలయం నుంచి ..బీఆర్ఎస్ సభకు



నెక్నాంపూర్ నుంచి తరలివెళ్తున్న నాయకులు



జెండా ఊపి ప్రారంభిస్తున్న మహేశ్ యాదవ్, ప్రసన్నరామ్మూర్తి



ఖైరతాబాద్ బడా గణేశ్ వద్ద బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మన్నె గోవర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్, గజ్జెల ఆనంద్




హైదర్‌గూడ నుంచి వరంగల్ రజతోత్సవ సభకు జెండా ఊపి ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్‌రెడ్డి



జై తెలంగాణ నినాదాలు చేస్తూ..



ప్రేమనగర్ లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు రావుల విజయ్ కుమార్



పెద్దతూప్ర గ్రామంలో పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, తదితరులు



శంషాబాద్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ..



సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు



సోమాజిగూడలో జెండాను ఆవిష్కరిస్తూ..